తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
08.04.2024
పేజీలు : 08



# ఇసుకాసురులు

- జోరుగా అక్రమ ఇసుక రవాణా
- అర్ధరాత్రి సమయంలో యథేచ్ఛగా తరలిస్తున్న వైనం
- పోలీసు రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపం
- అడ్డుకట్ట వేయాలని కోరుతున్న గ్రామ ప్రజలు

**బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి)**
హజ్గుల్ గ్రామంలో మాజీ సర్పంచ్ యు మాజీ ఎంపీటీసీ కలిసి ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా దర్జాగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలంలో గల హజ్గుల్ మంజీర పరివాహక ప్రాంతంలో మండల పోలీసుల మరియు రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా ఇసుకాసురులు అనుమతులు లేకుండానే అక్రమ ఇసుక రవాణాదారుల కుమ్మక్కుతో హజ్గుల్, శెట్లూర్, పుల్కల్, ఖద్గాం, వాజిద్నగర్ గ్రామ శివారులలో ఇసుక డంపులు వేసి రాత్రి సమయంలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా కొనసాగి స్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరో జు మధ్యాహ్నం సమయంలో గ్రామ శివా రులో ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంపులను వేసి ధనార్జనే ధ్యేయంగా ఇసుక దళారులు ప్రతిరోజు తన ఆగడాలను కొనసాగి స్తున్నారు. ఇటీవల మండల ప్రభుత్వ అధికారులు మారిన వారి అక్రమ ఇసుక రవాణా శైలి మాత్రం మారడం లేదని జనం అటు పోలీసులపై ఇటు అక్రమా ర్కులపై మండిపడుతున్నారు. అక్రమ ఇసుక రవాణా కథనాలు గతంలో వివిధ దినపత్రికల్లో రావడంతో దినపత్రి కల కటింగ్లతో స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఇక్కడ పనిచేసే రెవెన్యూ అధికారులను బదిలీ చేశారు. ఇటీవల వచ్చిన రెవెన్యూ అధికారులు సైతం అక్రమ ఇసుక దళారులకు సహకరి స్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు


# బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- బాజిరెడ్డి గోవర్ధన్‌ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- బాజిరెడ్డి గోవర్ధన్

**కమ్మర్పల్లి ఏప్రిల్07(జనంసాక్షి)**
బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వేముల ప్రశాంత్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఆదివారం రోజు లలితా గార్డెన్లో మూడు మండలాల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని ప్రజలకు ఈ విషయం అర్థమయ్యేలా బిఆర్ఎస్ కార్యకర్తలు తెలియజేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పి ఇప్పటికీ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల వీడియోలను ప్రతి ఒక ఓటరు వద్దకు తీసుకెళ్లి వారు చేస్తున్నటువంటి మోసాన్ని కండ్లకు కట్టినట్టుగా చూపించాలని అన్నారు. పసుపు బోర్డు ,ఎర్ర జొన్నల మద్దతు ధర విషయంలో ఎంపీ ఎన్నికల్లో కవిత కు ప్రజలు శిక్ష వేశారని, పసుపు బోర్డును ఐదు రోజుల్లో తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపీ అరవింద్ ఐదు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు పసుపు బోర్డు తేలేదు అలాంటి వ్యక్తిని మళ్లీ ఎంపీగా పోటీ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.అలాగే బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ తాను నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానని ఈసారి నిజామాబాద్ పార్లమెంటరీ ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పైన పోరాడుతానని అన్నారు.ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీ కార్యకర్తలు 45 రోజులపాటు కష్టపడి గెలుపు కోసం పని చేయాలని కోరారు. తర్వాత ఐదు సంవత్సరాలు

మిగతా 2లో..





# మోదీతోనే దేశాభివృద్ధి

- బిఆర్ఎస్, యువజన సంఘాల నాయకుల కాషాయతీర్థం
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎంపీ బండి సంజయ్

**శంకరపట్నం(జనంసాక్షి):** శంకరపట్నం మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజా పాష, యువజన సంఘాల నాయకులు ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్

మిగతా 2లో..



# ఘనంగా 'షబేఖద్ర్' వేడుకలు

**జమ్మికుంట ,ఏప్రిల్ 7 ( జనం సాక్షి):**
జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామం లోని జామే మసీద్ లో శనివారం రోజున జరిగిన పవిత్ర దినం షబేఖద్ర్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు షబెఖద్ర్ ,మానవాళి శ్రేయస్సు కోసం అల్లాహ్ ఖురాన్ ను భువికి పంపిన పుణ్యదినంగా దీన్ని ముస్లింలు భావిస్తారు. మహమ్మద్ ప్రవక్త కృపను పొందడానికి నమాజ్( ప్రార్ధన), హజ్( మక్కా యాత్ర), జకాత్( దానధర్మాలు చేయడం) వంటి ఎన్నో మార్గాలున్నాయి. వీటన్నింటిలోకి ఉపవాస దీక్షలు ఎంతో ఉత్తమమైన మార్గంగా ముస్లింలు నమ్ముతారు అందుకే రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి?నెల రోజుల ఈ దీక్షలో చివరి పది రోజులు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు రంజాన్ నెల రోజుల ఉపవాస దీక్షలో చివరి పది రోజుల్లోని బేసి

మిగతా 2లో..

## త్యాగాల పునాదుల మీద
# తెలంగాణ సాకారం

- కొద్దిమందికే ప్రత్యేక రాష్ట్ర ఫలాలు దక్కాయి
- తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

**గోదావరిఖని (జనంసాక్షి) :**
తెలంగాణ ఉద్యోగుల సంఘం.. రామగుండం రీజియన్ కమిటీ సమావేశం గోదావరిఖని ప్రెస్‌క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోరాటాలు బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ వనరులు, సంపద, నిరుద్యోగ సమస్య తీరుతుందని ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో 10ఏళ్ల పాలనలో కొద్దిమందికే సంపద అందింది. నిరుద్యోగ సమస్యలు పేరుకుపోయిందని, మళ్లీ ఆత్మహత్యల తెలంగాణగా ఏర్పడ్డదని, తెలంగాణ ఏర్పాటు కోసం సింగరేణి కార్మికుల పోరాటం మరువలేనిదని వారి స్ఫూర్తితోనే తెలంగాణ చిందించిందని, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలు తీరి సస్య శ్యామల తెలంగాణ ఏర్పడుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

మిగతా 2లో..





## అనాథ పిల్లలకు పాఠశాల సామగ్రి పంపిణీ

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** మ్యాన్‌కైండ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఆధ్వర్యంలో సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)లో భాగంగా కరీంనగర్ పట్టణంలోని కపిల్ బాలకుటీర్ సంక్షేమ చారిటబుల్ ట్రస్టులోని 45 మంది అనాథ పిల్లలకు, వెంకట్ ఫౌండేషన్‌లోని 30 మంది అనాథ పిల్లలకు పాఠశాల సామగ్రని ఆదివారం అందజేశారు. స్కూల్ బ్యాగ్స్, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్స్‌ను స్థానిక పిల్లల వైద్యుడు కన్నం దుర్గేశ్, న్యూరో సర్జన్ జొన్నల శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకులు శ్రీనివాస్, గంప వెంకట్, రామ్మోహన్‌రావు, ప్రతాప్, కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ అమ్ముల తిరుమలేశ్, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ యువజన సమాజ్‌లో ముగిసిన నామినేషన్ల స్వీకరణ.



**ఆర్మూర్, ఏప్రిల్ 7 ( జనం సాక్షి):** ఆర్మూర్ క్షత్రియ యువజన సమాజ్ ఎన్నికలలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు నామినేషన్లను స్వీకరించినట్లు క్షత్రియ యువజన సమాజ్ ఎన్నికల అధికారి సాత్ పుతె తులసీదాస్ చెప్పారు.ఆర్మూర్ లోని క్షత్రియ సమాజ్ పాఠశాలలో ఆదివారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్ష స్థానానికి పోహార్ క్రాంతి కుమార్, శ్రీనివాస్ చౌల, సాత్ పుతె సంతోష్, చౌల సాయి శ్రీనివాస్ లు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన కార్యదర్శి పదవికి దుమాని నీరజ్, గుండు క్రాంతి కుమార్ లు నామినేషన్లు వేశారు. అధ్యక్ష పదవికి నాలుగు నామినేషన్లు, ప్రధాన కార్యదర్శి పదవికి రెండు నామినేషన్లు వచ్చినట్లు ఆయన చెప్పారు.డిప్యూటీ ఎన్నికల అధికారి డమాంకర్ రవీందర్, ఎన్నికల పరిశీలకులు కర్తన్ హరి నారాయణ, సహాయ ఎన్నికల అధికారులు దోండి రవీందర్, ఎన్నికల సలహాదారులు కర్తన్ మధుసూదన్, సాత్ పుతె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మత్స్యగిరింద్ర స్వామి హుండీ లెక్కింపు

**సైదాపూర్(జనంసాక్షి):** మండలంలోని ఆదివారం రోజున శ్రీ మత్స్యగిరింద్ర స్వామి దేవాలయం హుండీని ఆలయ కమిటీ చైర్మన్ కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు చేచారు హుండీ ఆదాయం మొత్తం 14.445 రూపాయలు 30గ్రాములు వెండి వచ్చాయా న్నారు వెన్నంపల్లి సహకారసంఘం అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి పేరాల. రవీందర్ రావు, కంది.మల్లారెడ్డి, మునిగంటి. చేరాలు, కనుకుంట్ల మొండయ్య తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్యమే మహాభాగ్యం

### మెడిటేషన్ చేయండి... ఆరోగ్యంగా ఉండండి:ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ,వేములవాడ (జనంసాక్షి):** ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వేములవాడ పట్టణంలోని శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో హార్ట్ ఫుల్ నెస్ లో భాగంగా శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా మెడిటేషన్ వల్ల కలిగే లాభాల గురించి అవగాహన సదస్సు నిర్వహించన కార్యక్రమానికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాప్రభుత్వ విప్ మాట్లాడుతూ మెడిటేషన్ అనేది ఒక అద్భుతమైన ప్రక్రియ అని దీనిని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక అరగంట చేయడం వల్ల అద్భుతమైన ఫలితాలను పొందుతారని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, పౌష్టికాహారం తీసుకుంటూ,రోగ నిరోధక శక్తిని పెంచు కోవలన్నారు. ధ్యానం చేయడం వలన మనసు ఉల్లాసంగా ఉంటూ మనం దైనందిన జీవితంలో చురుగ్గా ఉంటమన్నారు..రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్యనికి పెద్ద పిట వేస్తోందన్నారు.ప్రజలు రోజు వారి అలవాటుల మార్పు లు చేర్పులు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అన్నారు.మారుతున్న ఆహారపు అలవాట్ల



వలన ప్రజలు చాలా వరకు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గతంలో సహజ సిద్ధమైన వనరులను ఉపయోగించి పంటలు పండించే వారిని కానీ నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎక్కువ మొత్తంలో రసాయనాలు ఉపయోగిస్తున్నారని దీనివలన కుడా సమస్యలు ఎదుర్కొంటున్నారని అనేక పరిశోధనలు వెల్లడించాయని అన్నారు.గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యం కల్పించేందుకు కళాకారుల చేత ప్రత్యేక ప్రోగ్రాములు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు,డాక్టర్లు పద్మాలత, శ్రీనివాస్, శోభారాణి ,రజిని, ప్రవీణ్,సంతోష్,టీచర్లు మాధవి ,గీతాదేవి,శ్రీరామచంద్ర మిషన్ సభ్యులు కొండం సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## సీఎం..సీఎండీతో మాట్లాడుతా..

**గోదావరిఖని(జనంసాక్షి) :** 1978 సంవత్సరంలో రోజున పోలీస్ కాల్పుల్లో చనిపోయిన సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ కుటుంబాన్ని ఆదుకొనుటకై విజ్ఞప్తి.ఆర్థికంగా నష్టపోయి దీనస్థితిలో ఉన్న మా కుటుంబంలో ఒకరికి వెంటనే సింగరేణి ఉద్యోగం లేదా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని,కుటుంబ పెద్దను కొల్పోయిన మాకు 3 ఎకరాల వ్యవసాయ భూమి, నష్టపరిహారంతో పాటు అన్ని సదుపాయాలు కల్పించి, మాకు తగు న్యాయం చేయగలరని వినతీ పత్రం అందించారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్‌క్లబ్లో ఆదివారం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం..నిరుద్యోగ సమస్యపై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా తెలంగాణ జనసమితి అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరామ్, సింగరేణి కార్మికుడు అమరుడు పుట్ట నారాయణ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని సోదరుడు పుట్ట రాజన్న వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కోదండరాం సింగరేణి సీఎండి, సీఎంతో మాట్లాడతానని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**హుజూరాబాద్, ఏప్రిల్ 7 (జనం సాక్షి ) :** మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో గత శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు యేముల పుష్పలత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, సొల్లు సునీత, శీలగాని లక్ష్మి, మల్లేశ్వరి, విమలలు పరామర్శించారు. మృతదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన గంట విజయ్, వర్ష, సింధులు మృతి చెందడం చాలా బాధాకరమని, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు వారు లేని లోటు పూడ్చలేదనిదన్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## త్యాగాల పునాదుల మీద తెలంగాణ సాకారం

సింగరేణిలో అసంఘటిత కార్మికులను పర్మినెంట్ చేయాలి,సింగరేణిలో ఓపెన్‌కాస్ట్ కాలుష్యాలను రద్దుచేసి, భూగర్భ గనులను వెలికి తీయాలి,సింగరేణిలో మెడికల్ కాలేజీలో సింగరేణి కార్మికులకు 80శాతం కేటాయించాలి,సింగరేణి కార్మికులకు 40శాతం లాభాల వాటాను ప్రకటించాలి,సింగరేణి కార్మికులకు ఫేస్ వర్క్‌పై అలవెన్స్ చెల్లించాలి,జీడికే లెవలింగ్ కార్మికులకు నూతన రోడ్లను, డాంబర్ రోడ్డు మేనేజ్మెంట్ సింగల్ రోడ్డు వేయించాలి,సొంత ఇంటి పథకం కార్మికులకు అమలు చేయాలి,కార్మికులకు 20 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి,కార్మికులకు పనిముట్ల నాణ్యమైనవి సమకూర్చాలి,యజమాన్యం డిస్మిస్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి,రిటైర్మెంట్ కార్మికులకు 20 లక్షల హెల్త్ కార్డు ఇవ్వాలి,కార్మికులందరికీ క్యాడర్ స్కీమ్ ఐదు సంవత్సరాలకు కుదించి క్యాడర్ స్కీమ్ అమలు చేయాలి,ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రామగుండం రీజన్ కమిటీ అధ్యక్షులు కామేరా గట్టయ్య, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు గురిజాల రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె విశ్వనాథ్, ఏఐఎఫ్టీయూ అధ్యక్షులు రాములు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఈ.నరేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి సత్యం, వెంగాల కనకయ్య, మీర్జా సలీంబేగ్, భీమయ్య, జనగాం కుమార్, మాదనబోయినీ వెంకటేశం, చీకటి వెంక టేశం, పొగాకుల శేఖర్, ఇందారం రాయపోశం, కన్నాల రాయలింగు,సుమారు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలిపించండి

ప్రజల కోసం ప్రతినిత్యము ప్రజల సేవకుడిగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్,మోర్తాడ్ మండల అధ్యక్షులు ఎలియా, ఎంపీపీ లోలం గౌతమి సుమన్ బిఆర్ఎస్ నాయకులు గడ్డం స్వామి,బద్దం రాజేశ్వర్ అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోదీతోనే దేశాభివృద్ధి

వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపిలో చేరిన వారిలో ఖాజాపాష, తెలంగాణ ఉద్యమకారుడు రాసమల్ల శ్రీనివాస్, అర్కండ్ల, కేశవపట్నం మాజి ఉప సర్పంచులు చెర్ల శ్రీనివాస్, బొంగోని కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, యువజన నాయకులు, పంజాల అనీల్ గౌడ్, కునారపు శ్రీనాథ్, బైరి రాజు, బొంతల రవి, మెడిశెట్టి రాజేష్, గుర్రం పవన్, రాసమల్ల సుధాకర్, రాసమల్ల రాజు, జూపల్లి రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు, ఎంపిటీసి ఎనుగుల అనీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, సీనియర్ నాయకులు దొంగల రాములు, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా 'షబేఖద్ర్ 'వేడుకలు.

రాత్రులు 21, 23, 25, 27, 29 వ రోజుల్లో ఏదో ఓ రోజున ఖురాన్ ను అల్లాహ్ భువికి పంపాడని ముస్లింలు విశ్వాసిస్తారు. వీటన్నింటిలోను ఏదో ఒక రోజు రాత్రి షబెఖద్ర్ అని మహనీయులు స్పష్టం చేశారు.27వ రోజున షబెఖద్ర్ కావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని భావిస్తారు. జామే మస్జిద్ మతగురువులు మౌలానా నౌమన్ హష్మీ; మౌలానా యాసీన్ మాట్లాడుతూ అల్లాహ్ దూతలు మానవాళి కోర్కెలు తీర్చడానికి, నరక భయాన్ని తప్పించడానికి భూమి మీద సంచరిస్తారని, అల్లాహ్ ఆదేశం మేరకు మానవుల కోర్కెలు తీర్చడానికి వారు సంసిద్ధులై వస్తారని చెప్పారు? దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రోజున జాగరణ చేస్తూ తమ ఇహపరమైన ఇబ్బందులను తొలగించాలని అల్లాహ్ ను ప్రార్థిస్తారని చెప్పారు.షబెఖద్ర్ రోజున పవిత్ర ఉపవాస దీక్షతో జాగరణ చేస్తే... వేయి నెలలు అంటే 83 ఏళ్ల 4 నెలల కాలంలో ఉత్తమ కర్మలతో పొందే పుణ్యఫలం దక్కుతుందని ముస్లింల నమ్మకమని మౌలానా యాసిన్ చెప్పారు. ప్రత్యకంగా 20 రకత్ తరావీ నమాజ్ నిర్వహించారు. ఆనంతరం మస్జిద్ సమీపంలో ఉన్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహు అలై దర్గాలోని సమాధులకు దర్శనం చేసుకున్నారు. వర్షాలు కురువాలని; పాడి పంటలు బాగా పండాలని, రాష్ట్రం సుభీక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. మత గురువులను శాలువాతో సన్మానించారు?మిఠాయిలను పంచారు మస్జిద్ కు విద్యుత్ దీపాలతో అలంకరించారు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, జామే మస్జిద్ ఉదర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్ జలీల్ పాల్గొన్నారు.

## ఆలయంలో పంచాంగ శ్రవణం

**ఆర్మూర్(జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ లో గల విశాఖ కాలనీలో శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ బాల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలోమంగళవారం పంచాంగ శ్రవణం నిర్వహించబడును. కోటర్మూర్, పెర్కిట్ చుట్టుపక్కల వార్డు ప్రజలు,భక్త జనులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు

## జామే మసీద్ నూతన కార్యవర్గం ఎంపిక



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 07, (జనంసాక్షి) :**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఖాదీమ్ జామే మసీద్ నూతన కార్యవర్గాన్ని షబే ఖదర్ సందర్భంగా ప్రార్థనల అనంతరం శనివారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మసీద్ కమిటీ అధ్యక్షులుగా సయ్యద్ జహంగీర్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ లాల్ మహ్మద్, మహ్మద్ బాబా, కోశాధికారిగా మహ్మద్ అహ్మద్, ప్రధాన కార్య దర్శి గా మహ్మద్ వాజీద్, జాయింట్ కార్యదర్శిగా మహ్మద్ తాజోద్దిన్, కార్యవర్గ సభ్యులుగా షాదు ల్ ఖురేషి, మహ్మద్ ఇర్ఫన్, షేక్ తాజ్, సయ్యద్ తాజోద్దిన్, మహ్మద్ రఫీలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎంపికైన మసీద్ కార్యవర్గాన్ని కులపెద్దలు డాక్టర్ అహ్మద్, జిల్లా కోఆప్షన్ సభ్యులు చంద్‌పాష, మహ్మద్ రహమాన్, జాఫర్‌లు సన్మానించి అభిన ందించారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందచేసిన కొమ్మిడి రాకేష్ రెడ్డి



**వీణవంక ఏప్రిల్ 7 ( జనం సాక్షి)** వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి. వారి వద్దకు తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరా మర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా ఆదివారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్.ప్రశాంత్.కర్ణాకర్. శ్రావణ్. అనిల్.తోపాటు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతకు ఘనంగా బోనాలు



**శంకరపట్నం, ఏప్రిల్ 07(జనం సాక్షి) :**కరీ ంనగర్ జిల్లా మాన కొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామంలో శనివారం గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి రంగ రంగ వైభవంగా బోనాలు సమర్పించారు . ఈ సంద ర్భంగా ఉమ్మడి కరీంనగర్ ఆర్ బీవీఆర్ రెడ్డి సంఘం డైరెక్టర్ చింతిరెడ్డి రమణారెడ్డి మాట్లాడారు ఉగాది పండుగ పురస్కరించుకుని గ్రామ దవత అయిన పోచమ్మ తల్లికి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి అత్యంత భక్తి శ్ధలతో భారీగా నెత్తిన బోనం ఎత్తి పూనకాలతో డప్పు చప్పులతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే అధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**బిచ్కుంద ఏప్రిల్ 07 (జనంసాక్షి)**ఇష్టపూర్వకంగా ఒకరిని విందుకు ఆహ్వానించి వారికి ప్రీతికరంగా కొసరి కొసరి వడ్డించి ఆనందించేవారు విశాల హృదయంతో. ఇటువంటి విందు భోజనాల వల్ల స్నేహాలు బంధుత్వాలు వెల్లివిరిసి ఆత్మీయ సంబం ధాలు బలపడతాయి. రేపు బిచ్కుంద మండలంలోని పత్లాపూర్ గ్రామ సమీపంలో గల విశ్రాంతి భవనం దగ్గరలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులు అందరూ ఈరోజు సాయంత్రం 5 గంటలకు హాజరై ప్రత్యేక దుఆ (ప్రార్థన)లో పాల్గొనాలని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కోరారు.

# రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రొడ్డ రామచంద్రం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 07, (జనంసాక్షి) :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెల ంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ రెండో తేది నుండి ఎనిమిదో తేది వరకు నిర్వహిం చతలపెట్టిన రాజ్యాంగ రక్షణ యాత్రలో మాల మహానాడు సోదరులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు అధ్యక్షులు రొడ్డ రామచంద్రం విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరిం చారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రొ డ్డ రామచంద్రం మాట్లాడుతూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాలు మూల స్తంభాలుగా మన భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందిస్తే మన



దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకొవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతున్నాయి అన్నారు. జీవించే హక్కు, మాట్లాడే స్వేచ్ఛ కోల్పోతున్నామన్నారు. ఈ పాపిష్టి పాలనలో ప్రజలను కులాలుగా, మతాలుగా విడగొడుతూ మనువాద వారసత్వాన్ని అమలు చేస్తున్నరన్నారు. ప్రభుత్వ రంగ సమస్యలను, సహజ వనరులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరెట్ల పరం చేస్తుందన్నారు. కార్పొరేట్ ఆర్థిక విధానాల దుష్ఫలితాల వల్ల పేద, ధనిక వర్గాల మధ్య రోజు రోజుకు దూరం పెరుగుతుందన్నారు. ఆహార అలవాట్లపై జాతీయవాదం పేరుతో దళిత, మైనార్టీ వర్గాలపై జరిగిన దాడుల నుండి మణిపూర్‌లో గిరిజన మహిళలను వివస్త్రను చేసిన సంఘటన వరకు రాజ్యాంగ హక్కులను కేంద్రం కాలరాస్తూనే ఉందన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యక వాదులు, రాజకీయాలకతీతంగా మద్దతు తెలిపి రాజ్యాంగ రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఏప్రిల్ 8న హైదరాబాదులో జరిగే ముగింపు రాజ్యాంగ రక్షణ యాత్ర సదస్సుకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో బురుక ఎల్లం, గాదం రామదాసు, లింగాల చంద్రం, ఎడబోయిన మల్లేశం, జంగం వంశీకృష్ణ, బుర్కా ధర్మేందర్, కొప్పెల్లి ప్రభాకర్, ఈసరి రాజు, జీడి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంలో వెంకటేశ్వర స్వామిని ని ఐటి, పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖ మం త్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం దర్శి ంచుకుని ప్రత్యేక పూజలు చేశారు. యావ త్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు , ప్రతి ఒక్క రూ ఆయురారోగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఆ దేవుణ్ణి కోరుకున్నారు. ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ ముస్కుల సురేందర్ రెడ్డి, చిదురాల దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుపలువురు ఉన్నారు.

## రైస్ మిల్ ప్రారంభం



**ముస్తాబాద్ ఏప్రిల్ 7( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం మొయినికుంట గ్రామ శివారులో శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ ప్రారంభించిన కల్వకుంట్ల గోపాల్ రావు, ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్ నిర్వాకులు, ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మండల ప్రజలు, పాల్గొన్నారు

## చల్లూర్ లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల పొదుపు సేవా సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**వీణవంక ఏప్రిల్ 7(జనం సాక్షి)**వీణవంక మండల ంలోని చ ల్లూరు గ్రామానికి చెం దిన పదో తరగతి బ్యాచ్ కు చెందిన 1990. బి1991 సంవత్సర పదవ తరగతి చదువు కున్న పూర్వ విద్యార్థుల పొదుపు సేవా సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు .వాయిస్ ఓవర్ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గా నల్ల సత్యనారాయణరెడ్డి.అధ్యక్షులుగా గంజి రాజేందర్. ఉపా ధ్యక్షులుగా కోటగిరి నగేష్.ప్రధాన కార్యదర్శిగా ఎలవేణి సమ్మయ్య.కార్యదర్శిగా దరిపెల్లి సారయ్య.కోశాధికారి గా కొమరవెల్లి గోపీనాథ్ వారితో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా తాటి పెల్లి లక్ష్మీ.దారిన శ్రీలత.సంపత్.ఎస్డి ఇమాముద్దీన్.కోట భాస్కర్ రెడ్డి. తదితరులను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.

## సీతారాముల కళ్యాణ తలంబ్రాలు కరపత్రాలు ఆవిష్కరణ



**బిచ్కుంద ఏప్రిల్ (జనం సాక్షి)**బాన్సువాడ డిపోలో డిపో మేనేజర్ సరిత దేవి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల పోస్టర్ ను ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఈనెల 17న భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో వాడిన గోటి తలంబ్రాలను మరియు ముత్యాలను భక్తులకు తమ ఇంటి వద్దకే చేరవేసే కార్యక్రమాన్ని టిఎస్ఆర్టిసి చేపడుతుందని, కేవలం 151 రూపాయలు చెల్లించి భక్తులు తమ ఇంటి వద్దకే ఈ తలంబ్రాలను పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా తలంబ్రాలు బుకింగ్ చేసుకోవడానికి కార్గో ఏజెంట్ నవీన్ ను 9912060488 సంప్రదించి బుకింగ్ చేసుకోవచ్చని లేదా సమీప మండలకేంద్రంలో గల బస్టాండ్ కార్గో కౌంటర్ కు వచ్చి బుకింగ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బన్సీలాల్ , డిపో సుప్రిండెంట్ సంజీవ్ రెడ్డి, మార్కేటింగ్ ఎక్సిక్యూటివ్ ఇర్ఫాన్, బిచ్కుంద కార్గో ఏజెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.బుకింగ్ కొరకు సంప్రదించవలసిన నెంబర్లుబాన్సువాడ - 9154298729బిచ్కుంద - 9912060488పిట్లం - 9951955097ఎల్లారెడ్డి - 7032924494మద్నూర్ - 8121121103పెద్ద కొడప్గల్ - 8790418449నిజాంసాగర్ - 9440054771పాల్గొన్నారు.

# మధు రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షే




**మంథని, (జనంసాక్షి) :** పుట్ట మధు అనే వ్యక్తి కి రాజకీయ జీవితం.. కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు దోపిడీ.. హత్య రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ లేకపోతే పుట్ట మధు అనే వ్యక్తి ఎవరో కూడా ఎవరికి తెలియకపోవన్నారు. తనకు తాను ఏదో గొప్ప నాయకునిగా ఉహించు కోవడం తగదన్నారు. రైతులకు ఎలా సాగు నీరు ఇవ్వాలో తమ నాయకునికి పూర్తిస్థాయిలో అవగాహన ఉందన్నారు. ఈ ప్రాంతంలో నీళ్ల వల్ల పంటలు మునిగితే ఎందుకు స్పందించలేదన్నారు. తాము సమన్వయం పాటిస్తున్నామని ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదన్నారు. తమపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఇక్కడి రైతుల భూములను లాక్కొని నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే పుట్ట మధు ఎందుకు అడ్డుకోలేక పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాట్లాడే హక్కు వారికి లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సీనియర్ నాయకులు శ్రీరాం భట్ల శ్రీనివాస్, మల్హర్ మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావ్, బీసీ సెల్ అధ్యక్షులు ఆయిలి, శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జీ, ఎస్సీ డివిజన్ అధ్యక్షులు సత్యం, టౌన్ అధ్యక్షులు పోల్ శివ, యువజన మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, టౌన్ అధ్యక్షులు పెంటరి రాజు, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు పర్శ వేణ మోహన్ యాదవ్, ఐ ఎన్ టి యు నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, యూత్ కార్యదర్శి ఎరుకల రమేష్, నాయకులు గుండా పాపారావు, నాగేల్లి జానీ ఎస్సీ మండల ప్రధాన కార్యదర్శి ఆకపాక సదయ్య, యూత్ కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాదుల శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రోడ్ల రాజేశ్వర్ ,తంగళ్ళపల్లి జగదీష్, ఎరుకల రమేష్, కొండ శేఖర్ రాజు లు పాల్గొన్నారు.

# అభినవ శ్రీరామ లక్ష్మణులు దుద్దిల్ల సోదరులు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు




**మంథని, (జనంసాక్షి) :** రైతులపై ప్రేమ ఉన్నోడివి అయితే కాళేశ్వరం ప్రాజెక్టుపై మంథని ప్రాంత రైతాంగం కోసం కనీసం ఒక్క లెఫ్ట్ అయినా పెట్టించావా..? అని పుట్ట మధును కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు వైనాల రాజు ప్రశ్నించారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబాన్ని విమర్శించే అర్హత మధుకు లేదన్నారు. ఈ ప్రాంత రైతాంగం కోసమే మంత్రి శ్రీధర్ బాబు ఎల్లంపల్లి ని కట్టించారు అని ,గుండారం నుంచి ముత్తారంకు టూటీఎంసీ నిర్మించారన్నారు. 10 సంవత్సరాల కాలంలో రైతుల నుండి తరుగు పేరుతో బస్తాకు 5 కేజీలు వసూలు చేసింది నీ ప్రభుత్వం కాదా..? అని అన్నారు. ఈ ప్రాంతం కోసం అహర్నిశలు పనిచేస్తున్న అభినవ శ్రీరామచంద్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీనుబాబు సోదరులు అని, వారిపై చిల్లర మల్లర వేషాలు వేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చిక్కుళ్ళ శ్రీనివాస్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా మంథని మండలానికి చెందిన పర్షవేన మోహన్ తెలంగాణ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం మంత్రి నివాసంలో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పార్టీ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్ నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రం మంత్రి శ్రీధర్ బాబు మోహన్ కు అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మోహన్ తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దిశగా కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీనిప్రధానిగా చూడాల ని ప్రజలుకోరుకుంటున్నారు

### మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని, (జనంసాక్షి ) :** రాహుల్ గాంధీని భారత దేశ ప్రధానిగా చూడాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు . కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్? ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శనివారం తుక్కుగూడలో జరిగిన తెలంగాణ ?జన జాతర సభలో మాటాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రాహుల్?గాంధీ పోరాటం చేస్తున్నారని మంత్రి శ్రీధర్?బాబు తెలిపారు. భారత్?జోడో యాత్ర పేరుతో కన్యా కుమారి నుంచి కాశ్మీర్?వరకూ పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలను తెలుసుకున్నారని గుర్తుచేశారు. న్యాయ్?యాత్ర పేరుతో దేశవ్యాప్తంగా 10 వేల కి.మీ. పాదయాత్ర చేసి యువత, మహిళలు, రైతులు, కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎలాల జలపతి రెడ్డి నియమాకం



**మల్లాపూర్ ఏప్రిల్ 07 (జనంసాక్షి)**తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి సుంకేత ఆదివారం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని నియామక పత్రాన్ని ఎలాల జలపతి రెడ్డి మల్లాపూర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జలపతి రెడ్డి మాట్లాడుతూ నియమాకానికి సహకరించిన నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు అట్లూరు లక్ష్మణ్ కుమార్, . విప్పు ఆది శ్రీను మ్మెల్యే ప్రభుత్వం విప్పు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానులకు అభినందనలు తెలిపారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



**మంథని, (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని, ధాన్యం కొను గోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని పిఎసిఎస్ సీఈవో తిమ్మరాజు సంతోష్ కుమార్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్, రామగిరి మండలాల్లోని సిద్ది పల్లె ,రొంపికుంట, పెన్సికల్ పేట, సుందిళ్ల, చందనాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. దళారులకు తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంట చేనులు ఎండిపోతున్నాయని బ్రాహ్మణపల్లి మల్లనపల్లి రైతుల ఆవేదన



**వీణవంక ఏప్రిల్ 7 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి.మల్లనపల్లి గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.రైతులు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన వ్యవసాయ పంట పొలాలకు సకాలంలో నీళ్లు రాక పంట పొలాలు ఎండుతున్నాయని.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంటలకు నీళ్లు అందించి రైతులను కాపాడుకోవాలని అన్నారు.గత మే నెలలో కూడా నిండుకుండలా చెక్ డ్యాములు చెరువులు నిండి ఉన్నాయని నేడు తాగడానికి నీరు కరువే పరిస్థితి ఉందో ఏమో అని భయాందోళనలకు గురవుతున్నామని పొట్టకచ్చిన వరి.మొక్కజొన్న పంటలు ఎండుతుంటే దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఇప్పటికైనా ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాపల్లి రాజ్ కుమార్.మండల రవీందర్. గడ్డి రాములు.మండల రాజు వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ఘన్ముకుల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు


## ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి



**వీణవంక ఏప్రిల్ 7( జనం సాక్షి)**వీణవంక మండలంలోని ఘన్ముకుల తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆదివారం నిర్వహించిన 6 వ తరగతి ప్రవేశ పరీక్షకు 225 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా199 మంది విద్యార్థులు హాజరయ్యారు. 7 వ తరగతి నుండి 10 వ తరగతి ప్రవేశ పరీక్ష కు 38 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 29 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిర్వహించిన ప్రవేశ పరీక్షల ఉత్తీర్ణత ఫలితాలు త్వరలో వెల్లడిస్తారని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని పుట్ట మధు ఇప్పుడు రైతుదీక్ష చేయడం విడ్డూరం

### శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**రామగిరి, ఏప్రిల్ 7, (జనంసాక్షి)** :మంథనిలో రైతుదీక్ష చేసిన సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రభుత్వంపై, మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను రామగిరి ఎంపిపి అరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్ ఖండించారు. ఈమేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత వర్షాకాలంలో ఆకస్మిక వరదలు వచ్చి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినప్పుడు పదివేల రూపాయల నష్ట పరిహారం ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా నేటికీ రైతులను ఆదుకోలేదని., ఆనాడు రైతుల పక్షాన మాట్లాడని పుట్ట మధు ఈరోజు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు. పదేళ్ల పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ను పడావు పెట్టిన పుట్ట మధు రైతుల గురించి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. రైతులకు నీళ్ళు విడుదల చేసినప్పటికీ దాన్ని రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడని., అయినా అతన్ని ఇప్పుడు మంథని నియోజకవర్గంలో ఎవరూ నమ్మే పరిస్థితి లేదని అన్నారు. మంథని ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్న శ్రీధర్ బాబు గారిని అనవసరంగా విమర్శిస్తే ఊకునేదే లేదని హెచ్చరించారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణంలో తీర్థప్రసాదాలు స్వీకరించిన కాంగ్రెస్ నాయకులు





**ముస్తాబాద్ ఏప్రిల్ 7( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామి%శ్ %డ్ల ఆంజనేయులు మరియు ఈరవేణి శ్రీనివాస్ గార్ల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి జెడ్పిటిసి గుండం నర్సయ్య వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎదునూరి భానుచందర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి ఉచ్చిడి బాల్రెడ్డి నల్ల చారీ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంలో పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదివారం పరామర్శించారు. కొండ లచ్చయ్య గౌడ్ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులని, మాజీ సర్పంచ్ పోయిల రాజయ్య తల్లి ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను, యాక్సిడెంట్ లో మృతి చెందిన ఉడుత చంద్రయ్య క ుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బిజిగిరి షరీఫ్ గ్రామం లోని జామే మసీదులోఘనంగా 'షబే ఖద్ర్ 'వేడుకలు



**జమ్మికుంట ,ఏప్రిల్ 7 ( జనం సాక్షి):** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామం లోని జామే మసీద్ లో శనివారం రోజున జరిగిన పవిత్ర దినం షబే ఖద్ర్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు షబెఖద్ర్ ,మానవాళి శ్రేయస్సు కోసం అల్లాహ్ ఖురాన్ ను భువికి పంపిన పుణ్యదినంగా దీన్ని ముస్లింలు భావిస్తారు. మహమ్మద్ ప్రవక్త కృపను పొందడానికి నమాజ్( ప్రార్థన), హజ్( మక్కా యాత్ర), జకాత్( దానధర్మాలు చేయడం) వంటి ఎన్నో మార్గాలున్నాయి. వీటన్నింటిలోకి ఉపవాస దీక్షలు ఎంతో ఉత్తమమైన మార్గంగా ముస్లింలు నమ్ముతారు? అందుకే రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి?నెల రోజుల ఈ దీక్షలో చివరి పది రోజులు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు?వేయి మాసాల పుణ్యఫలం:రంజాన్ నెల రోజుల ఉపవాస దీక్షలో చివరి పది రోజుల్లోని బేసి రాత్రులు 21, 23, 25, 27, 29 వ రోజుల్లో ఏదో ఓ రోజున ఖురాన్ ను అల్లాహ్ భువికి పంపాడని ముస్లింలు విశ్వాసిస్తారు. వీటన్నింటిలోను ఏదో ఒక రోజు రాత్రి షబెఖద్ర్ అని మహనీయులు స్పష్టం చేశారు.27వ రోజున షబెఖద్ర్ కావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని భావిస్తారు. జామే మస్జిద్ మతగురువులు మౌలానా నౌమన్ హాఫీజ్ మౌలానా యాసీన్ మాట్లాడుతూ అల్లాహ్ దూతలు మానవాళి కోర్కెలు తీర్చడానికి, నరక భయాన్ని తప్పించడానికి భూమి మీద సంచరిస్తారని, అల్లాహ్ ఆదేశం మేరకు మానవుల కోర్కెలు తీర్చడానికి వారు సంసిద్ధులై వస్తారని చెప్పారు? దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రోజున జాగరణ చేస్తూ తమ ఇహపరమైన ఇబ్బందులను తొలగించాలని అల్లాహ్ ను ప్రార్థిస్తారని చెప్పారు.షబెఖద్ర్ రోజున పవిత్ర ఉపవాస దీక్షతో జాగరణ చేస్తే... వేయి నెలలు అంటే 83 ఏళ్ల 4 నెలల కాలంలో ఉత్తమ కర్మలతో పొందే పుణ్యఫలం దక్కుతుందని ముస్లింల నమ్మకమని మౌలానా యాసిన్ చెప్పారు. ప్రత్యకంగా 20 రకత్ తరావీ నమాజ్ నిర్వహించారు. ఆనంతరం మస్జిద్ సమీపంలో ఉన్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహు అలై దర్గాలోని సమాధులకు దర్శనం చేసుకున్నారు. వర్షాలు కురువాలనిబీ పాడి పంటలు బాగా పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. మత గురువులను శాలువాతో సన్మానించారు?మిరాయిలను పంచారు? మస్జిద్ కు విద్యుత్ దీపాలతో అలంకరించారు? ఈ కార్య క్రమంలో జమ్మికుంట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, జామే మస్జిద్ %డ%దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్ జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీఐపై పారదర్శకత ఉండాలి

### సమాచార హక్కు చట్టంపైన అవగాహన సదస్సు

### మాజీ కమిషనర్ జి.శంకర్‌నాయక్




**గోదావరిఖని, ఏప్రిల్ 7, (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లాలోని అంబేద్కర్ భవన్‌లో సమాచార హక్కు చట్టంపైన అవగాహన సదస్సు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు అతిథిగా మాజీ సమాచార కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది..ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్‌కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్య లు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి అంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షులు నమిండ్ల హరీష్, కుమారస్వామి, వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షులు సాదబోయిన మల్లె పాక నాగరాజు, పవన్, ప్రవీణ్, పెండేల కార్తీక్, కిరణ్, బందెల యాదలక్ష్మి, గోపికారాణి, డాక్టర్ కీర్తి రెడ్డి, రజిత, లయన్స్ క్లబ్ పద్మజ, రాఖి, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## బావి పూడికతీత పనులు చేపట్టాలని గ్రామస్థుల నిరసన



**సైదాపూర్,ఏప్రిల్ 7(జనంసాక్షి ):** మండలంలోని సోమారం పంచాయతీ పరిధి గెర్రెపల్లి గ్రామంలో గల మాల కాలనీలో ఉన్న నల్లాల బావిలో పూడికతీత పనులు చేపట్టాలని కాలని వాసులు ఆదివారం బావి వద్ద తమ నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో బావి పనులను పూర్తి చేశారని, ఆసమయంలో అందులో సైడు బోర్లు కూడా వేశారని తెలిపారు. బావి నిండా నీరు ఉండదంతో ఎలాంటి సమస్యలు రాలేదని,బావిలో నీరు అడుగంటడంతో సైడ్ బోర్ల నుంచి వచ్చే నీరు బావిలో పడడంతో నీరు కలిషితం అవుతున్నాయని,స్నానాలు చేస్తే దురద వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.సంబంధిత అధికారులు బావికి పూడికతీత పనులు చేపట్టి బావిని శుభ్రం చేస్తే ఎలాంటి సమస్య ఉండదని తెలిపారు .కార్యక్రమంలో ఎనమల్ల రమేష్,దోకిడి తిరుపతి,వేముల బాబు,రమేష్,సుంకే వెంకటస్వామి,బజ్జూరి శోభ,తంగెళ్ల లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.